నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
శుక్రవారం
12 ఏప్రిల్
2024
పేజీలు 8
గుంటూరు
పల్నాడు



## నేడు ఏటుకూరు వద్ద సిద్ధం బస్సు యాత్ర

### ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి వెల్లడి

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

రాష్ట్ర నలుమూలల నుంచి దిక్కులు పిక్కటిల్లేలా అన్ని వర్గాల ప్రజల నుంచి వినిపిస్తున్న సిద్ధం సిద్ధమనే సింహనాదాలు జగనన్న జైత్రయాత్రకు సంకేతాలని ప్రభుత్వ విప్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి ప్రకటించారు. మేమంతా సిద్ధం బస్సుయాత్రకు ఊళ్ళకు ఊళు ్ళ తరలివస్తున్న తీరుతో రానున్న ఎన్నికల్లో కూటమి ఓటమి ఖరారైపోయిందని ఆయన స్పష్టం చేశారు. సాధారణ ప్రజలే కాకుండా ప్రజాస్వామ్యాన్ని కాంక్షించే ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా పోటెత్తుతున్న నేపథ్యంలో రాష్ట్రంలోని 175 అసెంబ్లీ, 25 పార్లమెంట్ స్థానాల్లో వైసీపీ అభ్యర్థులు తిరుగులేని విజయం సాధిస్తారన్న ధీమాను ఆయన వ్యక్తం చేశారు. నో డౌట్.. కుప్పంలో చంద్రబాబు, మంగళగిరిలో లోకేశ్, పిఠాపురంలో పవన్ కల్యాణ్ ఔట్ అని తేల్చి చెప్పారు. అసలు కూటమి అభ్యర్థులకు డిపాజిట్ దొరకడమే కష్టమని ఆయన అభిప్రాయపడ్డారు. శుక్రవారం ఏటుకూరు సమీపంలో జరుగనున్న సిద్ధం సభను జయప్రదం చేయాలని లేళ్ళ అప్పిరెడ్డి పిలుపునిచ్చారు.

### సమ సమాజ స్ఫూర్తి ప్రదాత

# జ్యోతిరావు పూలే

- జిల్లా కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి
- పూలేకు ఘనంగా నివాళి

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

సామాజిక సంస్కరణల నాందికర్త, మహిళల విద్యాభివృద్ధి రూపకర్త మహాత్మా జ్యోతిబా పూలే దేశంలో మానవాళి ఉన్నంత వరకు సమసమాజ స్థాపన స్ఫూర్తి ప్రధాత గా చిరస్మరణీయుడని జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. మహాత్మా జ్యోతిబా పూలే జయంతి సందర్భంగా గురువారం కలెక్టరేట్ లోని వీసీ సమావేశమందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మహాత్మా జ్యోతిబా పూలే చిత్రపటానికి జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి, సంయుక్త కలెక్టర్ జి రాజకుమారి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ దాదాపు 200 సంవత్సరముల క్రితం అనాటి సామాజిక పరిస్థితుల నేపథ్యంలో ఊహకందని విధంగా మహిళలను విద్యావంతులుగా తీర్చటానికి విద్యాలయాలను ప్రారంభించటం, మూడనమ్మకాలు, కులవివక్షత నిర్మూలనకు సాంఘిక సంస్కరణలకు శ్రీకారం చుట్టిన మహెూన్నత వ్యక్తి మహాత్మా జ్యోతిబా పూలే అన్నారు. అటువంటి మహనీయుని స్ఫూర్తిని బావితరాలకు తెలియచేయాలన్నా ఉద్దేశ్యంతోనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆయన జయంతి కార్యక్రమాలను ప్రతి సంవత్సరం నిర్వహిస్తుందన్నారు. వ్యక్తులు మారటం ద్వారా కుటుంబం తద్వారా గ్రామం, సమాజంలో మార్పు వస్తుందని తన అర్ధాంగి అయిన సావిత్రీ భాయి పూలేకు



విద్యనేర్పించి, మహిళలకు స్వంతంగా ఏర్పాటు చేసిన పాఠశాలలో సావిత్రీ భాయి పూలేని ఉపాధ్యాయురాలినిగా చేశారన్నారు. ప్రస్తుత సమాజంలో అక్కడక్కడ ఉన్న రుగ్మతలను ప్రాలదోలటానికి మహాత్మా జ్యోతిబా పూలే మిగతా 2వ పేజీలో



## రూ.100 కోట్ల నగదు, మద్యం, బంగారం స్వాధీనం

### రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి మీనా

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో




ఏపీలో ఎన్నికల వేళ అధికారులు తనిఖీలను ముమ్మరం చేశారు. ఇప్పటి వరకు రూ.100 కోట్ల విలువైన నగదు, మద్యం, డ్రగ్స్, బంగారం, వెండి స్వాధీనం చేసుకున్నట్టు రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముకేశ్ కుమార్ మీనా వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేసిన వివిధ చెక్‌పోస్టుల వద్ద ముమ్మరంగా తనిఖీలు చేపడుతున్నట్లు తెలిపారు. కేంద్ర ఎన్నికల సంఘం సూచనల మేరకు సరిహద్దు ప్రాంతాలు, జిల్లా సరిహద్దుల వద్ద సోదాలను మరింత విస్తృతం చేస్తున్నామని వివరించారు. సరిహద్దు రాష్ట్రాల పోలీసు బలగాలు, ఇతర ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలతో సమాచారాన్ని పంచుకుంటున్నట్లు తెలిపారు. అయితే, తనిఖీల్లో సాధారణ పౌరులకు ఎలాంటి ఇబ్బందీ లేకుండా వ్యవహరించాలని బృందాలను ఆదేశించినట్లు సీఈవో వివరించారు.

## సమ సమాజ స్ఫూర్తి ప్రదాత జ్యోతిరావు పూలే

(మొదటి పేజీ తరువాయి)

నిస్వార్ధంగా చేసిన సేవలను, అశయాలను స్ఫూర్తిగా తీసుకొని మనసుపెట్టి బాధ్యతగా బావితరాలకు అందించటమే ఆయనకు మనం అందించే ఘన నివాళి అని తెలిపారు. సంయుక్త కలెక్టర్ జి రాజకుమారి మాట్లాడుతూ స్త్రీ విద్య అవసరాన్ని దాదాపు 200 సంవత్సరాల క్రితమే గుర్తించి ఆ దిశగా ఎనలేని కృషి చేసిన సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిబా పూలే అన్నారు. అనాటి సమాజంలోని కుల వ్యవస్థను, కులవివక్షను, చాతుర్వర్ణ సిద్ధాంతాన్ని, మూడనమ్మకాల నిర్మూలనకు మహాత్మ జ్యోతిబా పూలే సంస్కరణలు బావితరాలకు అనుసరణనీయం అన్నారు. ప్రస్తుత సమాజంలో స్త్రీ విద్యకు ప్రాదన్యత ఉన్న మరింతగా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. సమసమాజ స్థాపన స్ఫూర్తి ప్రదాన మహాత్మా జ్యోతిబా పూలే అశయాలు బావితరాలు ఆదర్శంగా తీసుకొని కొనసాగించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నారు. కలెక్టరేట్ ఎల్ సెక్షన్ సూపరింటెండెంట్ లక్ష్మయ్య మహాత్మా జ్యోతిబా పూలే జీవిత విశేషాలు, అశయాలు, సంస్కరణలు వివరాలు తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి పెద్ది రోజా, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు మధుసూదనరావు, జిల్లా బీసీ సంక్షేమ సాధికారిత అధికారి టి వెంకటేశ్వర్లు, జిల్లా సహకార శాఖ అధికారి వీరాచారి, జిల్లా ఉద్యనశాఖ అధికారి రవీందర్, జిల్లా జౌళి శాఖ ఏడీ వనజ, సాంఘీక సంక్షేమ, బీసీ సంక్షేమ శాఖ అధికారులు, హాస్టల్ వెల్ఫేర్ అధికారులు, కలెక్టరేట్ కార్యాయల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## మారుతి నగర్ అభివృద్ధికి కృషి చేస్తాను

### గుంటూరు పశ్చిమ తెదేపా అభ్యర్థిగల్లా మాధవి



**గుంటూరు, మేజర్ న్యూస్ :** గుంటూరు పశ్చిమ నియోకవర్గం 39వ డివిజన్ మారుతి నగర్ ను, తాను గెలిచిన వెంటనే అభివృద్ధి చేస్తానని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి గల్లా మాధవి హామీనిచ్చారు. గురువారం 39వ డివిజన్ మారుతి నగర్ లో గల్లా మాధవి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భముగా డివిజన్ లో పర్యటించిన ఆమెకు సమస్యలు స్వాగతం పలికాయి. అనేక చోట్ల డ్రైనేజి సమస్యల వలన రోగాలు ప్రబలుతున్నాయని తమను పట్టించుకునే నాధుడు లేరని ఆవేదన వ్యక్తం చేసారు. ప్రజలందరికి అండగా మరి కొన్ని రోజుల్లోనే ప్రజా ప్రభుత్వం తెలుగుదేశం పార్టీ రాబోతున్నదని, అభివృద్ధి , సంక్షేమం లక్ష్యం గా పనిచేస్తామని మాధవి హామీనిచ్చారు .ఈ కార్యక్రమంలో మన్నవ మోహన కృష్ణ, డివిజన్ అధ్యక్షుడు సింగంశెట్టి వీరయ్య, రుస్తుంబాబు,శ్రీకాంత్,షేక్ రఫీ, వల్లమ్ శెట్టి వీరయ్య , ఈశ్వర్, మస్తాన్ వలి, బాజీ , వెంకటేశ్వరావు, సుబ్బారావు, ఆరోగ్యరావు, నిరీక్షణ రావు, ప్రభుదాస్, బాల కోటమ్మ, జనసేన అధ్యక్షుడు చేజర్ల శివకుమార్ , కార్పొరేటర్ వేములపల్లి శ్రీ రాం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# 20 ఏళ్లపాటు ముస్లిం విద్యార్థులకు ఉపకారవేతనాలు

- జీవీ ఆంజనేయులు
- వినుకొండలో ముస్లింలతో కలిసి ప్రార్థనల్లో పాల్గొన్న జీవీ, మక్కెన



**వినుకొండ మేజర్ న్యూస్ :** ముస్లింలకు తనదైన రంజాన్ కానుక ప్రకటించారు తెలుగుదేశం పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు జీవీ ఆంజనేయులు అన్నారు .. పవిత్రమైన రంజాన్ పర్వదినం సందర్భంగా స్థానిక మైనార్టీ విద్యార్థుల చదువులకు అండగా నిలిచేందుకు కొత్తగా తన వ్యక్తిగతంగా ఉపకార వేతనాల కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు వెల్లడించి వారందర్నీ ఆనందశ్చర్యాల్లో ముంచెత్తారు. గురువారం వినుకొండ తిమ్మాయపాలెం రోడ్‌లోని ఈద్గా వద్ద మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జున రావుతో కలసి ఈద్ ఉల్ ఫితర్ ప్రార్థనల్లో పాల్గొన్నారు జీవీ ఆంజనేయులు. ఈ సందర్భంగానే ముస్లింలు అందరికీ రంజాన్ పర్వదినం శుభాకాంక్షలు తెలిపి ముస్లింలతో కలిసి నమాజ్ చేశారు జీవీ, మక్కెన. అనంతరం మాట్లాడిన జీవీ నెలరోజుల పవిత్ర రంజాన్ ఉపవాస దీక్షల ముగింపు సందర్భంగా ఈద్ ఉల్ ఫితర్ వేడుకల్లో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నా అన్నారు. ఈ 30 రోజులుగా చేపట్టిన పవిత్ర ఉపవాస దీక్షలు, ప్రార్థనలతో ముస్లింల కోరికలన్నీ నెరవేరాలని అల్లాను ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. అలానే తన వ్యక్తిగత స్థాయిలో పేద ముస్లిం విద్యార్థుల చదువు కోసం ఏటా 100 మందికి చొప్పున రాబోయే 20 ఏళ్ల పాటు ఉపకార వేతనాలు అందిస్తానని కీలక ప్రకటన చేశారు జీవీ ఆంజనేయులు. 50 మంది బాలికలు, 50 మంది బాలురకు ఉపకార వేతనాలు అందిస్తామన్నారు. అంతేకాక వినుకొండ నియోజకవర్గంలో ఎక్కడ మసీదు కట్టినా తన వద్దకు పంపించాలని.. తన వంతు సహాయ సహకారాలు తప్పకుండా చేస్తానని హామీ ఇచ్చారు. వీటితో పాటు ముస్లింలకు ఎప్పుడు ఏ అవసరం వచ్చినా తన అండదండలు ఎల్లప్పుడూ ఉంటాయని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం రాగానే ముస్లిం మైనార్టీ సంక్షేమం, అభివృద్ధి కోసం మరిన్ని చర్యలు తీసుకుంటామని హామీనిచ్చారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే మక్కెన మాట్లాడుతూ ముస్లింలతో పాటు నియోజకవర్గ ప్రజలంతా సుఖ శాంతులతో ఉండాలని ఆకాంక్షించారు. ముస్లింలు చేసిన ప్రార్థనల ద్వారా అల్లా ఆశీస్సులు ప్రతి ఒక్కరికి ఉండాలన్నారు. వినుకొండ నియోజకవర్గం బాగా అభివృద్ధి చెందాలని అల్లాను ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

# అవినీతి సొమ్ము తాడేపల్లి కొంపకు తరలింపు

- ఐదేళ్లు జనం మొహం చూడకుండా పాలించిన సీఎం జగన్
- అత్తోట గ్రామ పర్యటనలో డాక్టర్ పెమ్మసాని



**గుంటూరు, మేజర్ న్యూస్ :** 'ఇసుక అక్రమ తవ్వకాలతో సహజ వనరులు దెబ్బతినడమే కాక, పంట భూములు కూడా నాశనం అవుతాయి. ఇసుక తవ్వకాల్లో వచ్చిన అవినీతి సొమ్మంతా తాడేపల్లి కొంపకు చేరుతున్నాయి. ప్రజలకు మొహం చూపించుకోలేని సీఎం ఐదేళ్లుగా బయటకు రాకుండా పాలన చేస్తున్నారు.' అని గుంటూరు పార్లమెంట్ టిడిపి అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ గారు మాట్లాడారు. తెనాలి నియోజకవర్గంలోని నందివెలుగు, అత్తోట గ్రామాలలో ఎన్నికల ప్రచారాన్ని నాదెండ్ల మనోహర్ తో కలిసి పెమ్మసాని గురువారం నిర్వహించారు. దారి పొడవునా ప్రజలంతా పూలవర్షంతో ఇరువురు నాయకులకు స్వాగతం పలుకగా, పలుచోట్ల భారీ గజమాలతో, హారతులు పడుతూ నాయకులను కార్యకర్తలు గౌరవించారు. ప్రజలను కలుస్తూ, స్థానిక సమస్యలను తెలుసుకుంటూనే నాయకులు ఇద్దరు ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కాగా ప్రచారం ముగింపు సభలో భాగంగా అత్తోటలో పెమ్మసాని మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వ హయాంలో 500 రీచ్ లను అక్రమంగా తవ్వినట్లు నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ తెలియజేసిందని చెప్పారు. ఇసుక తవ్వితే సహజ వనరుల అక్రమ రవాణా మాత్రమే గాక భూమిలోకి ఉప్పునీరు పూర్తిగా ఇంకిపోయి, పంట భూములను నిర్వీర్యం చేసే ప్రమాదం ఉందని తెలిపారు. అలాగే పవన్ అంటే ఆయనకు వ్యక్తిగత అభిమానం ఉందని, బిజెపితో పొత్తు పవన్ చొరవేనని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. పవన్ లాంటి నీతి నిజాయితీ గల వ్యక్తికి ఆవేశం కాకుండా, వైసీపీ నాయకుల్లా నక్కజిత్తులు ఉండాలా? అని ఓ ప్రశ్నకు సమాధానంగా పెమ్మసాని సమాధానం ఇచ్చారు. వేసవిలో కరెంటు కోతలు, నీటి ఎద్దడి వంటి సమస్యలను పరిష్కరించాల్సిన ఒక సీఎం దగ్గరుండి అవినీతిని ప్రోత్సహిస్తుంటే ప్రజాభివృద్ధి ఎలా జరుగుతుందని ప్రశ్నించారు. ఈ ప్రభుత్వాన్ని ప్రశ్నించడానికి ఒక పెమ్మసాని, పవన్ కళ్యాణ్ వంటి వ్యక్తులు ఎప్పుడూ ముందుంటారని ఆయన తెలిపారు

**స్వలాభం కోసమే వైసీపీలో పదవులు**

వైసీపీ నాయకులు కేవలం స్వలాభం కోసమే పదవులను ఉపయోగించుకుంటున్నారని తెనాలి నియోజకవర్గం అసెంబ్లీ కూటమి అభ్యర్థి నాదెండ్ల మనోహర్ మాట్లాడారు. చిత్తశుద్ధి ఉంటే యాదవపాలెంలో రోడ్లు ఎందుకు వేయలేకపోయారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాజశేఖర్ రెడ్డి బిడ్డను అని చెప్పుకొని గెలిచిన జగన్ ఇప్పుడు మాట ఎందుకు తప్పారో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు మహిళ జిల్లా అధ్యక్షురాలు అన్నాబత్తుని జయలక్ష్మి, జిల్లా జనసేన అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన కార్యకర్తలు నాయకులు

**గుంటూరు, మేజర్ న్యూస్ :** గురువారం గుంటూరు తూర్పు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం మైనారిటీ పెద్దలు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, జనసేన పార్టీ నాయకులు,కార్యకర్తలు, గుంటూరు తూర్పు ఎమ్మెల్యే అభ్యర్థి మొహమ్మద్ నసిర్ మర్యాదపూర్వకంగా కలిసి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నసీర్ మాట్లాడుతూ తనకు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతూ నియోజకవర్గ ప్రజలకు కార్యకర్తకి ఎప్పుడు తోడుగా ఉంటానని హామీ ఇచ్చారు. టిడిపి ప్రభుత్వం హయాంలోని అనేక సమీక్షేమ పథకాలు ప్రజలకు అందాయని ప్రస్తుత ప్రభుత్వంలో వాటన్నిటిని తుంగలోకి కలిపి పడేసారన్నారు. బీసీలను మైనార్టీలను గుర్తించింది ఒక్క తెలుగుదేశం పార్టీ అని రాబోయే ఎన్నికల్లో ప్రజలు వైసీపీకి ప్రభుత్వానికి గుణపాఠం చెప్పనున్నారని తెలిపారు.



# విరాళాలివ్వండి...ప్రచారంలో పాల్గొనండి



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్ న్యూస్: విరాళాలివ్వండి...ప్రచారంలో పాల్గొనండి... విజ్ఞులైన ప్రజలు వాస్తవాలు గ్రహించి ఓటేయాలి... అంటూ... జైభీమ్ రావ్ భారత్ పార్టీ(జేబీపీ) సత్తెనపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి జొన్నలగడ్డ విజయ్ కుమార్ పిలుపునిచ్చారు. రాష్ట్రం, సత్తెనపల్లి పై అభిమా నం ఉన్న వారంతా ముందుకొచ్చి జైభీమ్ రావ్ భారత్ పార్టీ(జేబీపీ)కి ఆర్థిక సాయం అందించి ఎన్నికల్లో తనకు మద్దతుగా ప్రచారంలో పాల్గొనాలని విజయ్ కుమార్ పిలుపు నిచ్చారు. గురువారం సత్తెనపల్లిలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఫోన్ పే నెంబర్ :- 9440740588.., స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఐ.ఆఫ్.ఎస్.సి కోడ్ ఎస్ బి ఐ ఎన్0000915, ఖాతా నెంబర్:- 1124709 2900, అదేవిధంగా పంజాబ్ నేషనల్ బ్యాంక్ ఐ.ఆఫ్.ఎస్.సి కోడ్ పి యు ఎన్ బి 0926900 ఖాతా నెంబర్:- 9269000100011434 లకు విరాళాలు పంపించాలని కోరారు. రెండేళ్ల నుంచి తన సొంత నిధులతో నియోజకవర్గంలో ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై అనేక ప్రజా ఉద్యమాలు, పోరాటాలు చేశానని చెప్పారు. ఎన్నికలు అంటే ఖర్చుతో కూడుకున్న అంశం..సామాన్యులు కాదు కదా ఒక స్థాయి ఉన్నవారు సైతం పోటీచేసే పరిస్థితి లేదన్నారు. అనధికారికంగా రూ.వందల కోట్లు ఖర్చు చేసి పరిస్థితికి పార్టీ అధినేతలు, నాయకులు తీసుకొచ్చి పోటీ చేయాలంటేనే భయపడాల్సిన పరిస్థితికి తీసుకొచ్చారన్నారు. ఎన్నికల సంఘం నిబంధనల మేరకు తాను ఖర్చు చేస్తానని పేర్కొన్నారు. ప్రజలకు మంచి చేయాలనే ఆశయం ఉంది. కాని నా వద్ద ఆర్థిక వనరులు లేని కారణంగా విజ్ఞులైన ప్రజలు విరాళాలు ఇచ్చి తమకు మద్దతు గా నిలవాలని కోరుతున్నాను. ప్రజలిచ్చే ప్రతి రూపాకీ లెక్కలు చూపుతానని ఆయన తెలిపారు.

# బీసీ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా జ్యోతిబాపూలే జన్మదిన వేడుకలు

సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్ న్యూస్: సత్తెనపల్లి పట్టణంలోని తాలూకా సెంటర్ లో పత్తిపాటి హరేకృష్ణ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి పూల మాల వేసి జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సంఘ నాయకులు మాట్లాడుతూ... "జ్యోతిరావు పూలే అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేసిన మహోన్నత వ్యక్తి" అని కొనియాడారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసిన ఈ సంఘంలో అన్ని మతాలు, కులాల ప్రజలు కూడా చేరవచ్చున్నారు. సావిత్రిబాయి పూలే భారతదేశంలో మహిళా విద్యకు మార్గదర్శకులు. అతను మహిళలకు, నిమ్న కుల ప్రజలకు విద్యను అందించే ప్రయత్నాలకు ప్రసిద్ధి చెందారు. విద్య యొక్క విశ్వీకరణను సమర్థించిన మొదటి సంఘ సంస్కర్త కూడా జ్యోతిరావు పూలే.. అని అన్నారు. 20 దశాబ్దాల క్రితం ఎన్నో అవమానాలను ఎదుర్కొన్న మహనీయుడు... దానికి వ్యతిరేకంగా పోరాడాడు. నేడు అటువంటి మహనీయుల విగ్రహాల ఏర్పా



టుకు నేటి పాలకులలో బీసీలు అవమానం ఎదుర్కొంటున్నారు. పూలే దంపతుల విగ్రహాలు ఏర్పాటును పాలకులు పాతాళానికి తొక్కిన విధానంపై పలువురు బీసీలు ఇది ఏమిటని చర్చించుకుంటున్నారు. ఆయా మహనీయులు మైనార్టీ మహనీయులు అబ్దుల్ కలాంకు, ఎస్. సి మహనీయులు గుర్రం జాషువా విగ్రహాలను ఏర్పాటు చేశారు. కానీ వాటి ప్రక్కన బీసీల ఆరాధ్యదైవం జ్యోతిరావు పూలే దంపతుల విగ్రహాల ఏర్పాటు కేవలం పాలకుల మోసకారి మాటలకే పరిమితము అవుతున్నాయని బీసీలందరు ఆలో చించుకోవాలని పలువురు బీసీ నేతలు అంటున్నారు. సినీ నటుల, రాజకీయ నేతల విగ్రహాలకు ఉన్న ప్రాధాన్యత పూలే దంపతుల విగ్రహాలకు లేదా అని పలువురు బీసీలు ఆవేదన చెందుతున్నారు. కార్యక్రమంలో కంటు వెంకట్రామయ్య, బి.కమలాకర్, గుంజి విజయకుమార్, చింకా అంకమ్మరావు, పిల్లుట్ల ఆంజనేయులు, పిక్కిలి శివ, పులహరి భానోజీ, అనంత ప్రహ్లాద, ఆలా సుబ్బారావు, సత్తెనపల్లి హరిబాబు, పల్లపు ధర్మారావు, గౌతుకట్ల శేషయ్య, పిల్లాకతుపు నాగేశ్వరావు, విప్పర్ల కొండలు, దుద్దిళ్ళ జగన్నాథం, చావల వెంకటేశ్వ ర్లు, కుమ్మరి దస్తగిరి, కె. శ్రీనివాస్, ఏలూరి శివాచారి, గుంటూరు గోవిం దు పాల్గొన్నారు.

# అధికార మార్పుతోనే నియోజకవర్గ అభివృద్ధి



పెరకాకాని మేజర్ న్యూస్: అధికారం మారితేనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యపడుతుందని జై భారత్ నేషనల్ పార్టీ పొన్నూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి వరికుంట రోశయ్య పేర్కొన్నారు ఎన్నికల ప్రచారంలో భాగంగా పొన్నూరు నియోజకవర్గంలోని పచ్చలతాడిపర్రు గ్రామంలో గురువారం ఎన్నికల ప్రచారాన్ని రోశయ్య నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన ప్రజలతో మమేకమవుతూ వారి సమస్య లు తెలుసుకుంటూ వాటికి పరిష్కారాలు తమ పార్టీ అధికారంలోకి వస్తే తీసుకునే చర్యల గురించి వివరిస్తూ తనకు ఓటు వేయవలసిందిగా ప్రార్థిస్తూ ముందుకు సాగారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో అట్టడుగు వర్గాలను కలుపుకొని అన్ని వర్గాలకు మేలు కలిగే విధంగా వారి సమస్యల పట్ల పోరాటం చేస్తూ జరుగుతున్న ఎలక్షన్లు విజయం సాధించాలని ప్రజల పక్షాన నిలబడాలని ప్రజల కోసమే పని చేయాలని వ్యవస్థలను చిదిమేస్తున్న రాజకీయ పార్టీ నాయకులకు బుద్ధి చెప్పే విధంగా పనిచేసే విజయం దిశగా పయనించాలని కోట్లు పెట్టి ఓట్లు కొని గద్దెనెక్కుతున్న ఈ రాజకీయ పార్టీ నాయకులకి బుద్ధి చెప్పాలంటే అతి సామాన్య పేద మధ్యతరగతి కుటుంబం నుంచి వచ్చిన తనను టార్చ్ లైట్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు

# ఈద్గా మైదానంలో ప్రత్యేక ప్రార్థనలు

నరసరావుపేట మేజర్ న్యూస్ : ముస్లింల పవిత్రమైన పండుగ రంజాన్ సందర్భంగా నరసరావుపేట ప్రకాష్ నగర్ ఈద్గా మైదానంలో గురువారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ రంజాన్ ఉపవాస దీక్షలద్వారా పరిఢవిల్లిన క్రమశిక్షణ, సహోదరత్వం, దైవభక్తి, ఆధ్యాత్మికచింతన స్ఫూర్తితో, "ఈద్-ఉల్-ఫితర్" పర్వదిన వేడుకలను కుటుంబ సభ్యులు, బంధుమిత్రులందరితో కలిసి సంతోషంగా జరుపుకోవాలని కోరుకున్నారు..అల్లా దీవెనలతో ఆంధ్రప్రదేశ్



రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలంతా కలిసిమెలిసి సుఖ సంతోషాలతో జీవించేలా భగవంతుని ఆశీర్వాదాలు అందాలని ప్రార్థించారు..విద్య, ఉపాధితో పాటు పలు రంగాల్లో ఆసరానందిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ముస్లింలకు భరోసాగా నిలిచిం దన్నారు. వారి జీవితాల్లో గుణాత్మక మార్పు కోసం అమలు చేస్తున్న పలు పథకాలు ఫలితాలనిస్తున్నాయని తెలిపారు.. మైనారి టీల అభివృద్ధికోసం అమలు చేస్తున్న పలు పథకాలు, ప్రగతి కార్యాచరణ దేశానికే ఆదర్శంగా నిలిచిందని, వారి అభివృద్ధి సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వ నిరంతర కృషి కొనసాగుతూనే వుంటుందనీ తెలిపారు ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ సోదరులు మరియు మత పెద్దలు మరియు వైస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, చైర్మన్ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# టిడిపితోనే మహిళలకు భరోసా: జూలకంటి శోభారాణి



మాచర్ల టౌన్, మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ హయాంలోనే మహిళలకు రక్షణ భరోసా అని ఎన్డీఏ మాచర్ల నియోజకవర్గం అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి సతీమని శోభారాణి అన్నారు. గురువారం మాచర్ల పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి వీధిలో ఆమే ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ప్రజలతో మమేకమై తెలుగుదేశం పార్టీ సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించారు. మహిళలకు అన్యాయం జరిగితే బుల్లెట్ కన్నా వేగంగా వస్తామంటూ బీరాలు పలికిన అధికార పార్టీ నాయకులు ఆచరణలో పెట్టలేకపోయారన్నారు. టిడిపి హయాంలో మహిళలకు రిజర్వేషన్లు డ్వాక్రా సంఘాలు దీపం పథకం లాంటి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని గుర్తు చేశారు. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడం జరుగుతుందని తెలిపారు. శ్రీనిధి ద్వారా 18 సంవత్సరాలు నిండిన బాలికలకు నెలకు 1500 రూపాయలు ఆర్థిక సాయం అందజేయడం జరుగుతుందని వివరించారు. ప్రచారంలో బండారు కృష్ణవేణి, పద్మావతి, కంభంపాటి అనిల్, చంటి, వెంకటేశ్వర్లు, ఎలమంద, జానీ భాష పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# పోలీసులు నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలి




నరసరావుపేట మేజర్ న్యూస్ : రానున్న ఎన్నికల్లో పోలీసులు నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలని పోలీస్ ప్రత్యేక పరిశీలకులు విశ్రాంత ఐపీఎస్ అధికారి దీపక్ మిశ్రా అన్నారు. గురువారం ఉదయం స్థానిక నరసరావుపేట కలెక్టర్ కార్యాలయంలోని ఎస్ ఆర్. శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ఎన్నికల నిర్వహణపై పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మరియు కలెక్టర్ శివశంకర్ లోతేటి జిల్లాలో ఎన్నికల నిర్వహణపై తీసుకుంటున్న చర్యలను పిపిటి ద్వారా వివరించారు. పోలింగ్ స్టేషన్లో కనీస వసతులు, సి విజిల్ యాప్, మోడల్ కోడ్ ఆఫ్ కండక్టర్ తదితర అంశములపై సుదీర్ఘంగా వివరించారు. అనంతరం జిల్లా ఎస్పీ బిందు మాధవ్ మాట్లాడుతూ పి పి టి ప్రజెంటేషన్ ద్వారా ఈ ఎస్ ఎం ఎస్ విధులలో భాగంగా ఇప్పటివరకు 139.51 లక్షల రూపాయలు సీజ్ చేసినట్లు వివరించారు. అదేవిధంగా ఇంటిగ్రేటెడ్ చెక్పోస్టులు ఇంటర్ డిస్ట్రిక్ట్ చెక్పోస్టులు మరియు జిల్లా సరిహద్దుల వద్ద తీసుకుంటున్న చర్యలను వివరించారు. అనంతరం స్పెషల్ పోలీస్ పరిశీలకులు దీపక్ మిశ్రా మాట్లాడుతూ ఎన్నికల సమయంలో విధులు బాధ్యతగా వ్యవహరించాలని రానున్న తరానికి మంచి సమాజాన్ని అందించేలా ఎన్నికలు నిర్వహించాలన్నారు. ఎన్నికల విధులలో ఒక వర్గానికి గాని ఒక రాజకీయ పార్టీకి గాని అనుకూలంగా వ్యవహరించ కూడదని, ఎన్నికల విధులలో అలసత్వం వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లా అండ్ ఆర్డర్ అడిషనల్ డీజీపీ సంకబ్రత భాగ్చీ, గుంటూరు రేంజి ఐజి సర్వ శ్రేష్ట త్రిపాఠి, జాయింట్ కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్, జిల్లా రెవెన్యూ అధికారి వినాయక %శీ%, పోలీస్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మతసామరస్యానికి ప్రతీక రంజాన్



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్ న్యూస్: రంజాన్ పర్వ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈద్గాల వద్ద సర్వమత సౌభ్రాతత్వం వెల్లి విరిసింది. మతసామరస్యానికి ప్రత్యేకత రంజాన్ పండుగను భక్తి శ్రద్ధలతో ముస్లింసోదరులు నిర్వహించుకున్నారు. గురువారం పట్టణంలోని ఈద్గా వద్ద జరిగిన ప్రత్యేక నమాజ్ కార్యక్రమంలో గుంటూరు నగర మాజీ మేయర్ కన్నా నాగరాజు పాల్గొన్నారు. ముందుగా ముస్లిం సోదరులందరికీ ఆయన రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జరిగిన ప్రత్యేక ప్రార్ధనలో పాల్గొన్నారు. ఒకరినొకరు ఆలింగనం చేసుకున్నారు. ఈ సందర్భంగా కన్నా నాగరాజు మాట్లాడుతూ... బంధుమిత్ర కుటుంబాలతో కలిసి ఆనందాలు నిండుగా ఈద్ ఉల్ ఫితర్ వేడుకలు జరుపుకోవాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. రంజాన్ మాసంలో కఠిన ఉపవాస దీక్షలు, క్రమశిక్షణతో చేసిన ప్రార్ధనలు, జకాత్, ఫిత్రా దాన ధర్మాలు సమత, మమతను పెంచుతాయని తెలియజేసారు. ఈ కార్యక్రమం లో వివిధ హోదాల్లో ఉన్న నియోజకవర్గ, పట్టణ, మైనారిటీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముస్లింలకు టిడిపిలోనే సముచిత స్థానం



తుళ్లూరు మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ ముస్లింలకు సముచిత స్థానాన్ని కల్పిస్తుందని ముస్లిం నాయకులు పేర్కొన్నారు గురువారం మండల వ్యాప్తంగా మసీదుల్లో ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు రాయపూడి సీడ్ యాక్సెస్ లో రోడ్డుపైనే టెంట్లు వేసి నమాజ్ చేశారుముస్లింలకు తెలుగుదేశం పార్టీ లో సముచిత స్థానం కల్పించిన ఘనత చంద్రబాబుదని ఆంద్రప్రదేశ్ లో ఉన్న ముస్లిం సోదరులందరు తెలుగుదేశంపార్టీకి మద్దతు ఇచ్చి తెలుగుదేశం ప్రభుత్వంలో భాగస్వాములు అవ్వాలని కోరారు ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి కోర్ ప్రాంతం లో రాయపూడి గ్రామంలో అధికసంఖ్యలో ఉన్న ముస్లిం లకు గత కొన్ని సంవత్సరాలుగా రంజాన్ నమాజ్ చదవటానికి ఈద్గా లేక కొన్ని సంవత్సరాలుగానాయకులు చుట్టూ తిరగటం జరుగుతుంది కానీ ఇంతవరకు మాకు ఎటువంటి న్యాయం జరగలేదు అన్నారు ఈసారైనా వచ్చే ప్రభుత్వం రాజధాని వేకెండ్ ల్యాండ్ లో రాయపూడి ఈద్గా కేటాయించాలని డిమాండ్ చేసారు

## ప్రపంచశాంతికి ప్రతీక పవిత్ర రంజాన్



పెదకాకాని మేజర్ న్యూస్: ప్రపంచ మానవాళికి శాంతి మార్గాన్ని ప్రబోధించిన ఇస్లాం మతం ప్రపంచ మానవాళికి శాంతికి ప్రతీక అని ముస్లిం మత పెద్దలు పేర్కొన్నారు గురువారం పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరుల నివాస కూడళ్లలో పండుగ వాతావరణం నెలకొంది నెల రోజుల పాటు అకుంఠిత దీక్షతో ఉపవాస దీక్షలు పూర్తి చేసుకున్న ముస్లిం సోదరులు పవిత్ర రంజాన్ పండుగ రోజున ఈద్-ఉల్-ఫితర్ నమాజ్ ను ఈద్గాలలో చదవడం కోసం మసీదుల నుండి ఇళ్ళ నుండి చిన్న పిల్లలతో సహా బయలు దేరి అల్లా నామస్మరణతో ఈద్గాలకు చేరుకున్నారు ఈద్గాలలో మత పెద్దల సూచనల ప్రకారం ఈదుల్ ఫితర్ నమాజ్ ను పూర్తిచేసుకుని ఒకరినొకరు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు పేదలకు అన్నదానం వస్త్ర దానం ధనదానం వంటి కార్యక్రమాలను ముస్లిం సోదరులు నిర్వహించారు

# పలు వార్డులలో బ్రహ్మారెడ్డి ఎన్నికల ప్రచారం



మాచర్ల, మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ మాచర్ల నియోజకవర్గం అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి గురువారం మాచర్ల పట్టణంలోని పలు వార్డులలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారానికి విచ్చేసిన బ్రహ్మ రెడ్డికి పార్టీ నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బ్రహ్మ రెడ్డి వార్డుల లోని ఇంటింటికి తిరిగి సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించారు. ఈ సంద ర్భంగా బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే సామాజిక పెన్షన్లు 4000 రూపాయలు చేస్తామని పెరిగిన పెన్షన్లు నేరుగా లబ్ధిదారుల ఇంటి వద్ద ఇవ్వటం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో రౌడీ మూకల రాజ్యం నానాటికి పేట్రేగి పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పెట్టుబడులు పరిశ్రమ లు రాక ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభించక యువత నిరాశాన్ని స్పృహలో మునిగిపోయారని అన్నారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే మాచర్ల పట్టణానికి నీటి సమస్య లేకుండా ప్రతి ఇంటికి కుళాయి పాటు చేసి నీళ్ళు అందిస్తామని అన్నారు. ప్రతి నియోజకవర్గ కేంద్రాల్లో ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. ప్రతి నియోజకవర్గ కేంద్రంలో ట్రామా ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేస్తామన్నారు. మౌలిక సదుపాయాలు కల్పనలో రాజీలేకుండా అభివృద్ధి పనులను చేస్తామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో కొమ్మెర దుర్గారావు, ఎనుముల కేశవరెడ్డి, మంజుల వెంకటేశ్వర్లు, మంజుల చెన్నయ్య, అనంత రాములు, వినోద్, లాలా, నాసరయ్య, కాశీపతి, సురేష్, తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# ప్రచారంలో బ్రహ్మారెడ్డికి బ్రహ్మారధం పడుతున్న ప్రజలు



మాచర్ల మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి ప్రచారంలో దూసుకుపోతు న్నారు ఆయనకు అభిమానులు కార్యకర్తలు ప్రజలు బ్రహ్మారథం పట్టి స్వాగతం పలుకుతున్నారు. గురు వారం మాచర్ల పట్టణంలో విస్తృతంగా ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే సామాజిక పెన్షన్లు 4000 రూపాయలు చేస్తామని, పెరిగిన పెన్షన్లు నేరుగా లబ్ధిదారుల ఇంటి వద్ద ఇవ్వటం జరుగుతుందన్నారు.రాష్ట్రంలో రౌడీ మూకల రాజ్యం నానాటికి పేట్రేగిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పెట్టుబడులు పరిశ్రమలు రాక ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభించక యువత నిరాశ నిస్పృహలో మునిగిపోయారని అన్నారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే మాచర్ల పట్టణానికి నీటి సమస్య లేకుండా ప్రతి ఇంటికి కుళాయి ఏర్పాటు చేసి నీళ్ళు అందిస్తామని అన్నారు.ప్రతి నియోజకవర్గ కేంద్రాల్లో ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. ప్రతి నియోజకవర్గ కేంద్రంలో ట్రామా ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేస్తామన్నారు. మౌలిక సదుపాయాలు కల్పనలో రాజీలేకుండా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో కొమెరా దుర్గారావు, యెనుముల కేశవరెడ్డి, విద్యాధరణి మురళి, పేరువాల పుల్లారావు, మంజుల వెంకటేశ్వర్లు, మంజుల చెన్నయ్య,అనంత రాములు,వినోద్ లాలా నాసరయ్య, కాశీపతి,సురేష్ తెలుగుదేశం, జనసేన,బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# వాలంటీర్ల జీతాల పెంపు నిర్ణయం హర్షణీయం



పెదకాకాని మేజర్ న్యూస్: తాము అధికారంలోకి వస్తే వాలంటీర్ల జీతాలను ఐదు వేల నుండి పదివేల వరకు పెంచుతామని చంద్రబాబు నాయుడు నిర్ణయం తీసుకోవడం హర్షనీయమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు కొర్రపాటి సురేష్ ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాలంటీర్లతో గొడ్డు చాకిరీ చేయించుకుని చిల్లర విదిల్చి ఆత్మగౌరవాన్ని దెబ్బతీసిన జగన్ మోహన్ రెడ్డిని వైసిపిని వాలంటీర్లంతా ఓడించడం ఖాయమని ఆయన అన్నారు రాష్ట్రంలో ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్న నిరుద్యోగ యువత వాలంటరీ వ్యవస్థతో జగన్ మోహన్ రెడ్డి తన ప్రచారానికి ఓట్లు కొనడానికి వాడుకోవాలని 5 ఏళ్ళ క్రితమే పగద్బంధీగా కుట్ర పన్నారని జగన్ మోహన్ రెడ్డి పాలనలో ప్రభుత్వ ఉద్యోగాలకు నోటిఫికేషన్లు లేక రాష్ట్రంలో పరిశ్రమ లు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక కనీసం ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ నిరుద్యోగులకు కార్పోరేషన్ల ద్వారా సబ్సిడీ రుణాలతో వ్యాపారాలు చేసుకునే అవకాశం లేక డిగ్రీలు పిజీలు బిటెక్ ఎంటెక్ ఎంబీఏ వంటి ఉన్నత చదువులు పూర్తి చేసి కూడా వృద్ధాప్య వికలాంగుల పెన్షన్లకు సుమారుగా కేవలం 5 వేల రూపాయలకు ఆత్మాభిమానం చంపుకుని జీవనోపాధి కోసం వాలంటరీ ఉద్యోగాలలో చేరి కాలం వెలిబుచ్చిన వాలంటీర్లకు వైసిపి కార్యకర్తలేనంటూ రాజకీయ రంగు పులిమి అవమానించారని.జగన్ చేతగాని పాలనలో రాజధాని లేక సంక్షేమం అభివృద్ధి లేక చదువుకున్న చదువుకు తగ్గ ఉద్యోగాలు ప్రత్యామ్నాయ అవకాశాలు లేక 5 ఏళ్ళుగా విసిగి వేసారిపోయిన వాలంటీర్లకు నారా చంద్రబాబు నాయుడు గారు 10 వేల రూపాయలకు జీతం పెంచుతూ హామీ ప్రకటించడంతో హర్షధ్వానాలతో మంచి రోజులు వస్తాయని జగన్ మోహన్ రెడ్డి దరిద్రపు పాలన పోవాలని రాష్ట్రంలో వాలంటీర్లు కూడా వేయి కళ్ళతో ఎదురు చూస్తున్నారని.వాలంటరీల ద్వారా అమాయక ప్రజలకు గ్రామాల్లో ముఖ్యంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ సామాజిక వర్గాలకు పథకాలు తీసేస్తారని అపోహలు కల్పించి అబద్ధాలు ప్రచారంతో ప్రజలను లొంగదీసుకుని ఓట్లు కొనుగోలు చేయాలనుకున్న జగన్ కుట్రలు విచ్ఛిన్నం కావడంతో ఎన్నికల్లో ప్రజలను ప్రలోభాలకు గురి చేయకుండా విధులకు దూరంగా ఉండాలని ఉన్నత న్యాయస్థానాలు ఎలక్షన్ కమిషన్ ప్రకటించిండంతో జగన్ ఓడిపోవడం ఖాయమని ఓర్వలేక అక్కసుతో అమాయక పేద వృద్ధాప్య వికలాంగుల పెన్షన్‌దారులను కుట్రపూరితంగా ఇబ్బందులకు గురి చేసి ఆ నెపం చంద్రబాబు పై నెట్టి రాజకీయ లబ్ధి పొందాలనుకుంటున్నారని.జగన్ కుట్రలను ప్రజలు వాలంటరీలు మేధావులు యువత విద్యావంతులు అందరూ గమనిస్తూనే ఉన్నారని రాబోయే ఎన్నికల్లో వైసిపిని చిత్తుగా ఓడించి జగన్నాటకానికి ముగింపు పలికి వాలంటరీల ఆత్మాభిమానం ఆత్మగౌరవాన్ని చాటాకోవాలని వాలంటీర్లు ఎవరూ రాజీనామాలు చేయొద్దు ప్రజలను ప్రలోభాలకు గురి చేసే వైసిపి నేతలకు సహకరించి రాష్ట్రానికి అన్యాయం చేయొద్దని టిడిపి రాష్ట్ర నాయకులు కొర్రపాటి సురేష్ తెలిపారు.

## జ్యోతిరావు పూలే ఆశయాలను కొనసాగిద్దాం



పేద కాకాని మేజర్ న్యూస్ :అంటరానితనం కులవివక్షత కుల వ్యవస్థ నిర్మూలనకు మహిళోద్ధరణకు నిరంతరం కృషి చేసిన జ్యోతిరావు పూలే ఆశయాలను భవిష్యత్ తరాలు కొనసాగించాల్సిన అవసరం ఉందని పేద కాకాని మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పేర్కొన్నారు గురువారం తెలుగుదేశం పార్టీ మండల కార్యాలయంలో జ్యోతిరావు పూలే జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి జ్యోతిరావ్ పూల్ గారి చిత్రపటానికి పూలు మాలలు వేసి ఘన నివాళులు అర్పించినారు. అనంతరం స్వీట్లు పంచినారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం - జనసేన - బిజెపి పార్టీల రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గం, మండలం గ్రామం నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొనారు.

## ఘనంగా జ్యోతిరావు పూలే జన్మదిన వేడుకలు



పొన్నూరు మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక మామిళ్ళపల్లి బస్టాండ్ వద్దగల మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద జరిగిన సభకు ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి గుంటూరు జిల్లా అధ్యక్షుడు ఆరేటి రామారావు అధ్యక్షత న గురువారం జరిగిన సభలో పొన్నూరు మండల తహసిల్దార్ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. తదనంతరం తహసిల్దార్ కేకును కట్ చేశారు. పూలే జీవిత చరిత్రను వారు వివరించారు. ఆరేటి మాట్లాడుతూ పూలే మహారాష్ట్ర రాష్ట్రాల్లో 1828 ఫిబ్రవరి 20 న జన్మించాడని అతనికి 13 సంవత్సరాల వయసులో 8 సంవత్సరాల వయసున్న సావిత్రి భాయి పూలే తో 1845 సంవత్సరంలో వివాహము జరిగినదని అన్నారు. బ్రాహ్మణులు మరియు అగ్రవర్ణాలు తప్ప వేరే కులస్తులు చదువురాదనే ఆంక్షలు ఉన్న ఆనాటి రోజులలో పూలే స్కాటిష్ మిషన్ హైస్కూల్ లలో విద్య నభ్యసించి తన భార్య కు కూడా తనే విద్య నేర్పి మహిళకు కూడా విద్యా విజ్ఞానము యొక్క ప్రాముఖ్యతను వివరించి మహిళా పాఠశాలను ఏర్పాటు చేసి సావిత్రిబాయి పూలే చేత పాఠశాలలో చదువు చెప్పించిన గొప్ప వ్యక్తి అన్నారు. సత్యశోధక్ సమాజ్ ఏర్పాటు చేసి సాంఘిక దురాచారాలకు వ్యతిరేకముగా పోరాడిన వ్యక్తి అన్నారు. ఈ కార్యక్రమంలో మాకాని రమేష్, ఆరే వెంకట్రావు, అవ్వారు వెంకటేశ్వరరావు, మల్లెల వెంకట్రావు, బొద్దులూరి రంగారావు, శ్రీనివాసరావు బోర్రు రామారావు, దళిత నాయకురాలు వందనం , జంగా రాజేష్ ,రాజు తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ న మహిళలకు చీరల పంపిణీ. సర్పంచ్ నరేష్



మాచవరం ,మేజర్ న్యూస్ : మాచవరం మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ , మాజీ సైనికుడు రాగిడి నరేష్ రంజాన్ పండుగను పురస్కరించుకొని మహిళలకు వృద్ధ మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాల నుండి ప్రతి సంవత్సరం రంజాన్ రోజున మహిళలకు వృద్ధ మహిళలకు చీరలు అందజేసి రంజాన్ శుభాకాంక్షలు చెప్పటం ఎంతో ఆనందంగా ఉంటుందని ఆయన అన్నారు. సేవా కార్యక్రమం చేయడంలో ఉన్న తృప్తి ఏ సేవలో లేదని ఆయన అన్నారు. గ్రామంలో వృద్ధ మహిళల దగ్గరికి వారి ఇంటి దగ్గరకు వెళ్లి చీరలు ఇచ్చి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

## నారా లోకేష్ విజయాన్ని కాంక్షిస్తూ వృద్ధులకు అన్నదానం



మంగళగిరి టౌన్ మేజర్ న్యూస్ : మంగళగిరి గుంటూరు ఛానల్ వద్ద ముక్తినాథ్ నగర్లోని ముక్తినాథ్ వృద్ధుల ఆశ్రమంలో రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని నియోజకవర్గ టీడీపీ అసెంబ్లీ అభ్యర్థి నారా లోకేష్ విజయాన్ని కాంక్షిస్తూ ఆశ్రమం నిర్వాహకులు అవ్వారు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో గురువారం వృద్ధులకు అన్నదానం నిర్వహించి, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మే 13వ తేదీన జరిగే సార్వత్రిక ఎన్నికల్లో నియోజకవర్గ టీడీపీ అసెంబ్లీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నారా లోకేష్ ను, గుంటూరు పార్లమెంటు టీడీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పెమ్మసాని చంద్రశేఖర్ లను ప్రజలు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. నారా లోకేష్ గెలుపొందితే నియోజకవర్గం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు జంజనం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# తెదేపా ప్రచారానికి ప్రజలు బ్రహ్మరథం



పొన్నూరు మేజర్ న్యూస్ : ఎన్నికల ప్రచారంలో భాగంగా పొన్నూరు పట్టణంలోని 22,23 వార్డు లలో గురువారం తెదేపా అభ్యర్థి ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ ఎన్నికల ప్రచారానికి ప్రజలు బ్రహ్మ రథం పట్టారు .తెలుగుదేశం-జనసేన-బిజెపి ప్రకటించిన బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ, సూపర్ 6 సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రాలు పంచుతూ మహిళలకు, యువతకు మరియు ప్రజలకు తెలియజేస్తూ, వార్డులోని ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు సంఘం డెయిరీ చైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ 3 సంవత్సరాల నుండి పెన్షన్లు ఆపేసారని ఎందుకు ఆపేశారని అడిగితే మీకు సొంత ఇల్లు ఉందని ఆపేసామని చెప్తున్నారు. నాకు సొంతిల్లు ఏమీ లేద య్యా, సచివాలయం వారు చెప్తున్న ఆ ఇల్లు ఉంటే నాకు రిజిస్ట్రేషన్ చేసి నాకు ఇవ్వండి అని సచివాల యం వారికి చెప్పడం జరిగింది.మున్సిపాలిటీ నీరు సరిగా రావడం లేదని మున్సిపాలిటీ వారికి చాలాసార్లు కంప్లైంట్ చేసినా, సరిగా పట్టించుకోవడంలేదని మాకు త్వరగా మున్సిపాలిటీ కులాలు కూడా ఏర్పాటు చేయాలని కోరారు.అయ్యా నాకు పెన్షన్ తీసేసారు ఎందుకని అడిగితే నీ పేరున రెండు కరెంటు మీటర్లు ఉన్నాయని అన్నారు. నా పేరును ఒక్క మీటర్ కూడా లేదండి. నాకు ముందు వెనక ఎవరూ లేరు మీరు నాకు తిరిగి నా పెన్షన్ నాకు ఇప్పించాలని కోరారు.నాకు రెండు సంవత్సరాల నుంచి వృద్ధాప్య పెన్షన్ ఆపేశారు ఎందుకు ఆపేసారని సచివాలయం వారినని అడిగితే మీకు కరెంటు బిల్లు ఎక్కువ వస్తుందని చెప్పారు కానీ కరెంట్ బిల్లు ఎంత వచ్చిన నేను కడుతూనే ఉన్నాను కరెంటు బిల్లు ఎక్కువ అని సాకు చూపి నాకు పెన్షన్ ఆపేసారు కానీ కరెంట్ బిల్లు వచ్చినంత కడుతున్నప్పటికీ నాకు పెన్షన్ ఇవ్వడం లేదు నాకు పెన్షన్ ఇప్పించవలసిందిగా కోరుచున్నాను.సొంత స్థలం ఉండి ఇల్లు కట్టుకో వడానికి లోన్లు మంజూరు చేయాలని కోరారు. సైడ్ డ్రైన్లు సరిగా లేక మురుగు నీరు రోడ్డు మీదకి వస్తుందని, పాములు రోడ్డుపైకి వస్తున్నాయని, రోడ్డుమీద నడవడానికి మేము చాలా ఇబ్బందులు పడుతున్నామని త్వరగా సైడ్ డ్రైన్లు ఏర్పాటు చేయాలని కోరారు.మాకు కొత్త రేషన్ కార్డులు ఇప్పించాలని ప్రజలు కోరారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే మా సమస్యలను మీరే పరిష్కరించాలని నరేంద్ర కుమార్ కోరారు.ఈ సవ ాస్యలపై సానుకూలంగా స్పందించిన ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ అధికారంలోకి రాగానే సత్వర పరిష్కారానికి కృషి చేస్తానని వార్డులోని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బండ్లమూడి బాబురావు, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎద్దు సోంబాబు, పట్టణ ఎస్సీ ఎస్సీ సెల్ అధ్యక్షులు తోటకూర నరేష్, గోవతోటి రాంబాబు, గుంపుల చిన్న, కుమ్మరగుంట బాబు, దాసి సోనీ, బుస్సా అబ్రహం, కోట సురేష్, తవ్వ విజయ్, వేమ రాము, సుధీర్, సి హెచ్ ఏసుదయమ్మ, ఓడ సరోజినీ, గోవతోటి కామేశ్వరి, పదుమర్తి అబ్రహం, వేముల శ్రీకాంత్, గట్టుపల్లి డేవిడ్ పాల్, కట్ట ప్రేమ్, జెపి జాన్, నామ విద్యాధర్, వేముల డానియేల్ బాబు, మద్దు సుజన్ కుమార్ మరియు జనసేన జిల్లా కార్యవర్గ సభ్యులు తాళ్లూరి అప్పారావు, దేశంసెట్టి సూర్య, రాధా-రంగా మిత్రమండలి గుంటూరు జిల్లా అధ్యక్షులు యన్న%శీ% నాయుడు, పొన్నూరు పట్టణ నాయకులు అకుల గోపి, అన్నదాస్ చిన్న, ఆదెల్ల వాస%శీ%తి, తాళ్లూరి శివ పార్వతి, మండల నాయకులు, గరికిపాటి చినారి, సుధా వసంతు, ఉప్పు గోపి, మరియు జనసైనికులు,వీర మహిళలు, తెలుగుదేశం-జనసేన-బిజెపి పార్టీల మహిళలు, నాయకులు, కార్యకర్తలు అభిమానులు, మరియు 22 మరియు 23 వార్డుల ప్రజలు పాల్గొనడం జరిగింది.

# మూడు పార్టీల ఎజెండా ప్రజల ప్రభుత్వం కోసమే



తెనాలిరూరల్,మేజర్ న్యూస్: తెదేపా అధినేత నారా చంద్రబాబునాయుడి అక్రమ అరెస్ట్ తట్టుకోలేక మృతి చెందిన రూరల్ మండలం కొలకలూరు గ్రామనికి చెందిన దాచేపల్లి శివరామయ్య (68 )కుటుంబాన్ని గురువారం నారా భువనేశ్వరి పరామర్శించి రూ.3 లక్షల ఆర్థికసాయాన్ని చెక్కు ద్వారా అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రజలను అభివృద్ధికి నోచుకోలేకుండా వైసీపీ ప్రభుత్వం కుట్రపన్నుతుం దని ఈ ఐదేళ్లలో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమం చేపట్టలేదని ఈ ప్రభుత్వానికి కక్ష ఉంటే తెదేపా కార్యకర్తలపై చూపాలే కానీ ప్రజలపైన ఏంటని ప్రశ్నించారు.రాష్ట్రంలో గంజాయి విచ్చలవిడిగా విక్రయాలు జరుగుతున్న ఈ వైసీపీ ప్రభుత్వం అరికట్టలేదని,యువకులతో పాటు మహిళలు కూడా సేవిస్తున్న ఎలాంటి చర్యలు తీసుకోలేని నీచమైన ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వమని దుయ్యబట్టారు.దేశంలో రాజధాని లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ మిగిలిపోయిందని ఒక్క రాజధాని కాదు కదా మూడు రాజధానులు కూడా లేవని తెలిపారు.తెదేపా ప్రవేశపెట్టిన ప్రతి ఒక్క పథకాన్ని అడ్డుకున్నారన్నారు.ప్రజల ప్రభుత్వం రావాలంటే కూటమిని గెలిపించాలని పిలుపునిచ్చారు. మూడు పార్టీల ఎజెండా ప్రజల ప్రభుత్వం కోసమేనన్నారు. ఈ రాక్షస పాలన నుండి ప్రజలు విముక్తి పొందాలంటే ఓటుతో యుద్దానికి సిద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్, తెనాలి కూటమి అభ్యర్థి నాదెండ్ల మనోహర్, గుంటూరు పార్లమెంట్ కూటమి అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్, నన్నపనేని రాజకుమారి,తెదేపా, జనసేన, బీజేపీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# స్టేఆర్డర్ కాపీ తెచ్చేలోగానే ఇల్లు కూల్చేశారు ..!

## యువనేత ఎదుట చేనేత ప్రముఖుడి ఆవేదన.!

## తటస్థ ప్రముఖులతో యువనేత లోకేష్ భేటీ

మంగళగిరి టౌన్ మేజర్ న్యూస్ : రాబోయే ఎన్నికల్లో ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చేనేతల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. మంగళగిరికి చెందిన తటస్థ ప్రముఖులతో యువనేత నారా లోకేష్ గురువారం భేటీ అయ్యారు. మంగళగిరి 4వవార్డులో నివసిస్తున్న జంజనం మల్లేశ్వరరావు నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. వారి కుటుంబసభ్యులు యువనేతకు సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మల్లేశ్వరరావు తమ ప్రాంతంలో నెలకొన్న సమస్యలతోపాటు చేనేతలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను యువనేత దృష్టికి తెచ్చారు. గతఏడాది అక్టోబర్ 5వతేదీన నిర్మాణంలో ఉన్న తమ భవనాన్ని ఎమ్మెల్యే ఆర్కే ప్రోద్బలంతో అధికారులు కూల్చివేశారని ఆవేదన చెందారు. తమ ప్రాంత వాసులంతా దశాబ్దాలుగా ఎండోమెంట్స్ భూముల్లో నివాసం ఉంటున్నామని తెలిపారు. తాము ఇల్లు నిర్మించుంటుండగా నిలిపివేయాలని ఎండోమెంట్ అధికారులు నోటీసులు జారీచేశారు. వెంటనే తాము హైకోర్టుకు వెళ్లగా స్టే ఇచ్చింది. సంబంధిత కాపీని తెచ్చేలోపుగా అధికారులు నిర్మాణంలో ఉన్న భవనాన్ని కూల్చివేశారని వాపోయారు. లోకేష్ స్పందిస్తూ... జగన్, ఆయన సామంతరాజులకు తెలిసింది కూల్చివేతలు మాత్రమేనని అన్నారు. అధికారంలోకి వచ్చాక ఎండోమెంట్స్ వారికి ప్రత్యామ్నాయ భూమి చూపించి, దీర్ఘకాలంగా నివసిస్తున్న వారికి శాశ్వత పట్టాలిచ్చేలా తాము చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. చేనేతల ఎదుర్కొంటున్న సమస్యలకు కూడా శాశ్వత పరిష్కారం చూపుతామని యువనేత హామీ ఇచ్చారు. ముఖ్యంగా చేనేత వస్త్రాలపై జిఎస్టీ రద్దుచేస్తామని, ముడిసరుకు సబ్సిడీతోపాటు చేనేత వస్త్రాలకు మెరుగైన మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తామని చెప్పారు. అనంతరం 14వవార్డుకు చెందిన మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాండ్రు శ్రీనివాసరావును ఆయన కార్యాలయంలో యవనేత కలుసుకున్నారు. లోకేష్ మాట్లాడుతూ... మంగళగిరి చేనేతలపై తమకు ప్రత్యేకమైన ప్రేమ ఉందని, వారికి ఏ కష్టమొచ్చినా గుండెల్లో పెట్టుకుని చూసుకుంటానని అన్నారు. అందులో భాగంగానే మంగళగిరిలో 25 అత్యాధునిక మగ్గాలతో వీవర్స్ శాలను ఏర్పాటుచేశామని, టాటా సంస్థతో ఒప్పందం చేసుకుని మెరుగైన మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తున్నట్లు చెప్పారు. మంగళగిరిని ఆదర్శంగా తీర్చిదిద్దాలన్నదే తన సంకల్పమని, రాబోయే ఎన్నికల్లో తనను ఆశీర్వదించి మంచి మెజారిటీతో అసెంబ్లీకి పంపాలని లోకేష్ కోరారు.

# మంగళగిరి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



మంగళగిరి టౌన్ మేజర్ న్యూస్ : మంగళగిరి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 197వ జయంతి వేడుకలు గురువారం నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి వై నాగరాజు గారు జూనియర్ సివిల్ జడ్జి సిహెచ్ వి రామకృష్ణ గారు పాల్గొని పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షు లు శృంగారపాటి బాలమురళీకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కుదరి శేఖర్ బాబు, ప్రధాన కార్యదర్శులు మాలపాటి సురేంద్ర బాబు, రెంటపల్లి రాజేష్, సంయుక్త కార్యదర్శి డాక్టర్ తాతా సాంబశివరావు, మహిళా కార్యదర్శి వింజమూరి భారతీదేవి, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ కార్యదర్శి గుర్రం రామారావు, ఎగ్జిక్యూ టివ్ మెంబర్స్, పలువురు సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

# టిడిపిలో చేరిన జగన్ సన్నిహితుడు..!



మంగళగిరి రూరల్ మేజర్ న్యూస్ : మంగళగిరిని దేశంలోనే నెం.1గా తీర్చిదిద్దాలన్న యువనేత నారా లోకేష్ సంకల్పానికి నియోజకవర్గ ప్రజలనుంచి అనూహ్య స్పందన లభిస్తోంది. లోకేష్ నినాదానికి ఆకర్షితులైన వివిధ పార్టీల నేతలు యువనేత సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరుతున్నారు. తాజాగా ముఖ్యమంత్రి జగన్ సన్నిహితుడు, మంగళగిరి రూరల్ మండలం కురగల్లు గ్రామానికి చెందిన ఎస్సీ కమిషన్ మాజీ సభ్యులు కట్టెపోగు బసవరావు ఆధ్వర్యంలో 10మంది టిడిపిలో చేరారు. జగన్ కు సంఘీభావంగా ఇడుపులపాయ నుంచి విశాఖపట్నం వరకు బసవరావు 2వేల కి.మీ.లు పాదయాత్ర చేశారు. వైసిపి అధికార ంలోకి వచ్చాక జగన్ విధానాలతో విభేదించి ఎస్సీ కమిషన్ సభ్యత్వానికి రాజీనామా చేశారు. చంద్ర బాబు నేతృత్వంలో దళితుల అభివృద్ధి సాధ్యమని నమ్మి తాము టిడిపిలో చేరుతున్నట్లు చెప్పారు. వీరితో పాటు తాడేపల్లి రూరల్ ఉండవల్లి గ్రామానికి చెందిన లంకా భువన శేషగిరి చరణ్, కే.ఫణిశర్మ ఆధ్వర్యంలో 20 మంది పార్టీలో చేరారు. వీరందరికీ లోకేష్ పసుపు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నారా లోకేష్ మాట్లాడుతూ%శ్రా% ఎస్సీల కోసం గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన 27 సంక్షేమ పథకాలను రద్దుచేసిన దళిత ద్రోహి జగన్ అని దుయ్యబట్టారు. జగన్ పాలనలో 188 దళితులను ఊచకోత కోశారు. దళితులను చంపిన డోర్ డెలివరీ చేసిన అనంతబాబు లాంటి వారిని పక్కనబెట్టుకున్నారు. ప్రతిరోజూ రాష్ట్రంలో ఏదో మూల దళితులపై దాడులు కొనసాగుతూనే ఉన్నాయి. అధికారంలోకి వచ్చాక దళితులకు పూర్తి రక్షణ కల్పిస్తామని, దళితు లపై దాడులు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు. ప్రజాప్రభుత్వం అధికారం లోకి వచ్చాక గత ప్రభుత్వ హయాంలో దళితులకు అమలు చేసిన సంక్షేమ పథకాలన్నీ పునరు ద్ధరిస్తామని చెప్పారు. ఎస్సీ కార్పొరేషన్ ను బలో పేతం స్వయం ఉపాధి రుణాలు అందజేస్తామని లోకేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మంగళగిరి మండల అధ్యక్షుడు తోట పార్థసారథి ఇంకా పలువు నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సామాజిక ప్రజాస్వామ్యానికి పునాది వేసిన పూలే



సత్తెనపల్లి రూరల్, మేజర్ న్యూస్ : బడుగు ,బలహీన, వర్గాలకు విద్యను అందించి సామాజిక ప్రజాస్వామ్యానికి పునాది వేసిన తొలి మహాత్ముడు జ్యోతిరావు పూలే అని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. గురువారం జ్యోతిబా పూలే 134వ జయంతిని పురస్కరించు కుని బిసి సంఘాల ఆధ్వర్యంలో అంబటి నివాసం లో, వైయస్సార్ సిపి బీసీ సంఘం నాయకులు తుమ్మల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో వైయస్సార్సీపి కార్యాలయంలో జరిగిన కార్యక్రమా ల్లో ఆయన పూలే చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళలర్పిం చారు. ఈ సందర్భంగా మంత్రి అంబటి మాట్లాడుతూ జ్యోతిరావు పూలే, బిఆర్ అంబేద్కర్ల స్ఫూర్తితో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహ నరెడ్డి విద్యా వ్యవస్థలో సాహసోపే తమైన సంస్కరణలు అమలు చేశారన్నారు. విద్యావ్యవస్థలో సమూల మార్పులు తెచ్చారన్నారు. నాడు- నేడు తో ప్రభుత్వ పాఠశాలల ఆధునీకీకరణ, గోరుముద్ద తో పౌష్టికాహారం, అమ్మఒడితో ప్రభుత్వ పాఠశా లలపై భరోసాను పెంచారన్నారు. పేద వర్గాలకు ఆంగ్లమాధ్యమాన్ని ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. బలహీన వర్గాలను రాజ్యాధికారానికి చేరువ చేసేందుకు అత్యధిక వెనుకబడిన వర్గాలకు రాజ కీయ ప్రోత్సాహాన్ని అందించారని అంబటి అన్నా రు. గుంటూరు ఏఎంసీ చైర్మన్ నిమ్మకాయల రాజనారాయణ మాట్లాడుతూ వైయస్సార్ సిపి ఆధ్వర్యంలోనే పేద వర్గాలకు రాజకీయ గుర్తింపు లభించిందని వివరించారు. రానున్న ఎన్నికల్లో సత్తెనపల్లిలో అంబటి రాంబాబును, పార్లమెం టులో అనిల్ కుమార్ యాదవ్ను గెలిపించుకుం దాం అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డికి అండగా ఉందామని కోరారు. కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు సహారా మౌలాలి, వైఎస్ ఆర్ సిపి అనుభంధ సంఘాల నాయకు, పలువురు కౌన్సిలర్లు, క్రియా శీలక కార్యకర్తలు, బిసి సంఘాల బాధ్యులు తదితరులున్నారు.

# తెలుగుదేశం కూటమి గెలుపే ధ్యేయంగా జనం పార్టీ మద్దతు



గుంటూరు,మేజర్ న్యూస్ : దళిత గిరిజనులు ఐక్యతతో ఉంటే సమస్యల సాధన సాధ్యమవుతుందని దళిత గిరిజనుల నాయకుడు జనం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కంభం ఆనందక ుమార్ పేర్కొన్నారు. గురువారం అరండల్ పేట ఒకటవ లైన్ లోని మినీ అంబేద్కర్ భవన్లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆనంద్ కుమార్ మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ లో పాలక ప్రభుత్వం తీరు బాగాలేదని ఎస్సీ ఎస్టీల సంక్షేమానికి తిలోదికాలు పలికిందని ఆయన విమర్శించారు. తెలుగుదేశం బిజెపి జనసేన కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా దళిత గిరిజనులు కృషి చేయాలని ఆయన పిలుపుని చ్చారు. గుంటూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ గెలుపు కోసం జనం పార్టీ నాయకులు కార్యకర్తలు కృషి జ రపాలన్నారు. గత నాలుగు సంవత్సరాల 11 నెలల కాలంలో దళిత ఆదివాసీలను అభివృద్ధికి దూరం చేసిన పాలక పార్టీకి ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం నేర్పాలని ఆయన పేర్కొన్నారు. విలేకరుల సమావేశంలో రాష్ట్రీయ మహాజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు పిల్లి రాంబాబు, జనం పార్టీ నాయకులు చల్లా రత్న రాజు, కర్రి రోశయ్య, బండి అమర్ ,ఈగ శివ కృష్ణ ,ఏకలవ్య సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ జగన్నాథం వరకుమార్ తదితరులు పాల్గొన్నారు

# అంజుమన్- యి- హిమాయతుల్ ఇస్లాం ఈద్గాలో లోకేష్ రంజాన్ ప్రార్థనలు



మంగళగిరి టౌన్ మేజర్ న్యూస్ : ఈద్-ఉల్-ఫితర్ పర్వదినాన్ని పురస్కరించుకొని యువనేత నారా లోకేష్ మంగళగిరి అంజుమన్- యి- హిమాయతుల్ ఇస్లాం ఈద్గాను గురువారం సందర్శించారు. ముస్లింసోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన యువనేత వారితో కలిసి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈద్గా వద్ద యువనేతకు ఘనస్వాగతం లభించింది. క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ పర్వదినాలు. దివ్య ఖురాన్ ఆవిర్భవించింది ఈ మాసంలోనే. మహ్మద్ ప్రవక్త లా ఇల్లాహ ఇల్లల్ల అనే సూత్రం ప్రకారం మానవులను కష్టాల నుంచి కాపాడేది రంజాన్ మాసం. అల్లా దయతో ఈ ఏడాది రాష్ట్ర ప్రజానీకానికి కష్టాల నుంచి విముక్తి కలగాలని లోకేష్ ఆకాంక్షించారు. ఆయనతోపాటు పలువురు ముస్లిం నేతలు ముస్లిం సోదరులు, పాల్గొన్నారు.

# మతసామరస్యానికి ప్రతీక రంజాన్



సత్తెనపల్లి రూరల్, మేజర్ న్యూస్ : రంజాన్ పర్వ దినోత్స వాన్ని పురస్కరించుకొని ఈద్గాల వద్ద సర్వమత సౌభ్రాతృత్వం వెల్లి విరిసింది. మతసామరస్యా నికి ప్రత్యేకత రంజాన్ పండు గను భక్తి శ్రద్ధలతో ముస్లింసోద రులు నిర్వ హించుకున్నారు. గురువారం పట్టణంలోని ఈద్గా వద్ద జరిగిన ప్రత్యేక నమాజ్ కార్యక్రమంలో జలవనరుల శాఖామాత్యులు అం బటి రాం బాబు పాల్గొన్నారు. ముందుగా ముస్లిం సోదరులందరికీ ఆయన రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జరిగిన ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. ఒకరినొకరు ఆలింగనం చేసుకున్నారు. పండుగను పురస్కరించుకొని అన్ని వసతులు ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా అంబటి మాట్లాడుతూ ముస్లిం సామిజక వర్గానికి వైయస్సార్ సిపి అండగా ఉంటుం దన్నారు. రానున్న ఎన్నికల్లో పేదల పక్షపాతి జగన్మోహనరెడ్డి ని మీరు ఆశీర్వదించాలని కోరారు. ఆయతో పాటు ముస్లిం సంఘాల నాయకులు, వైయస్సార్ సిపి అనుబంధ సంఘాల బాధ్యులు తదితరులున్నారు.

# ఘనంగా రంజాన్ వేడుకలు



ఈపూరు మేజర్ న్యూస్: రంజాన్ పర్వ దినాన్ని పురస్కరించుకొని ఈద్గాల వద్ద సర్వమత సౌభ్రాతృత్వం వెల్లి విరిసింది.మతసామరస్యానికి పవిత్ర మైన రంజాన్ పండుగను గురువారం భక్తి శ్రద్ధలతో ముస్లింసోదరులు నిర్వహించుకున్నారు.మండలం లోని కొండ్రముట్ల, వనికుంట, ఈపూరు, ముప్పాళ్ల తదితర గ్రామాలలో రంజాన్ పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు.ముందుగా ముస్లిం సోదరులు ఒకరినొకరు ఆలింగనం చేసుకున్నారు.పండుగను పురస్కరించుకొని అన్ని వసతులు ఏర్పాట్లు చేశారు.వక్కపొద్దుల ముగింపు కార్యక్రమం కావటం తో భక్తులు విరివిగా పాల్గొని ఎంతో భక్తి శ్రద్ధలతో కార్యక్రమాన్ని నిర్వహించారు.

